# పత్రికా ప్రకటన

తేది:12.12.2022

ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ విభాగం డా.విష్ణుకుమారన్ ఆధ్వర్యంలో భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, "మహాకవి భారతి"గా ప్రసిద్ధుడైన సుబ్రహ్మణ్య భారతి జన్మ జయంతి సభను నిర్వహించారు. సోమవారం వర్శిటీ ఎమెనో భవనంలో సుబ్రహ్మణ్య భారతి జన్మ జయంతి సందర్భంగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథంలు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... సుబ్రమణ్య భారతి 1882 డిసెంబర్ 11న తమిళనాడు రాష్ట్రం తూత్తుకుడి జిల్లాలో జన్మించారని అన్నారు. అత్యంత యుక్త వయసు నుంచి సంగీతం అభ్యసించడం ప్రారంభించారని.. పదకొండవ యేటనే కవితలు అల్లడం నేర్చారని.. విద్యలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి పేరిట "భారతి" అన్న బిరుదాన్ని అతను పొందారని అన్నారు. ఈయన విశేషమైన పట్టుదలతో, కృషితో 32 భాషలు నేర్చుకున్నారని.. అందులో 29 భారతీయ భాసలు, 3 విదేశీ భాషలున్నాయని అన్నారు. 1907 ఏప్రిల్ నాటికల్లా అతను తమిళ వారపత్రిక ఇండియా, ఆంగ్ల వార్తాపత్రిక బాల భారతంలకు సంపాదకత్వం వహించసాగారని అన్నారు. ఆయన తెలుగు భాషను "సుందరతెనుంగు" అని కీర్తించారని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులైన తిలక్, గాంధీ, లజపతిరాయ్ వంటివారిని ప్రస్తుతించే కవితలు వంటి విస్తారమైన, విభిన్నమైన అంశాలను స్వీకరించి అద్భుతమైన రీతిలో రాశారన్నారు. అతనికి అనేక భాషల్లో లోతైన ప్రవేశం ఉండటంతో భారత జాతీయ, సంస్కరణ నాయకులైన అరబిందో, బాలంగాధర్ తిలక్, స్వామి వివేకానంద వంటి వారి ప్రసంగాలను అనువించారని అన్నారు.

వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... ఆధునిక తమిళ సాహిత్యంలో మార్గదర్శకునిగా ఆయనను భావిస్తుంటారని అన్నారు. ఈయన కవిత్వంలో ప్రగతిశీలమైన, సంస్కరణాత్మకమైన ఆదర్శాన్ని వ్యక్తీకరించారని అన్నారు. భారతి రచించిన పాటలను తమిళ సినిమాల్లోనూ, సంగీత కచ్చేరీల్లోనూ విస్తారంగా ఉపయోగిస్తుంటారని అన్నారు. అనేక విధాలుగా ఆధునిక తమిళ సాహిత్యంలోకెల్లా అతను ఆలోచన, ఊహ, పద్యంలోని పటుత్వం కొత్తపుంతలు తొక్కాయన్నారు. ఈయన స్త్రీలు రాజకీయాల్లో భాగస్వాములు కావాలని ప్రబోధిస్తూ, ఉద్యమించిన వారిలో మొట్టమొదటి సంఘసంస్కర్తగా భావిస్తారని అన్నారు. స్త్రీల హక్కుల గురించి, వారి విద్య గురించి విస్తృత స్థాయిలో చింతన చేశారన్నారు.

వర్శిటీ రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సుబ్రహ్మణ్య భారతి జన్మ జయంతి సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ప్రత్యేక వక్తలుగా ఆచార్య జె.వి.సత్యవాణి, డా.జి.పద్మనాభన్‌లు పాల్గొని సుబ్రహ్మణ్య భారతి గారి జీవిత చరిత్ర గురించి ప్రసంగించారు. అదేవిధంగా వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారి కథలను వర్శిటీ స్కూల్ డీన్ ఆచార్య ఎమ్.ఎన్.వెంకటేశ రచించి మాలూరు విజయ్ ఆధ్వర్యంలో నాటకాలుగా ప్రదర్శించి ప్రజలకు తెలియజేసేందుకు సంబంధించిన "నకుల" పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.
సుబ్రహ్మణ్య భారతి జన్మ జయంతి సందర్భంగా వర్శిటీలోని అన్ని భాషా శాఖలకు సంబంధించిన విద్యార్థులకు వకృత్వ, వ్యాస రచన మరియు పాటల పోటీలను నిర్వహించి వాటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరి లోకనాథం, అధ్యక్షులుగా స్కూల్ డీన్ ఆచార్య బి.ఎస్.శివకుమార్, డా.జి.పద్మనాభన్, ఆచార్య టి.విష్ణుకుమరన్, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నోడల్ ఆఫీసర్ డా.డి.మాబుని, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


NAKULA


శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్




శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

